గొల్లపల్లిలో వైద్య శిబిరం

సుల్తానాబాద్ రూరల్, డిసెంబర్ 10: కరీంనగర్ మెడికవర్ వైద్యశాల ఆధ్వర్యంలో గొల్లపల్లిలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాస్ దాదాపు 120 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో తదితర వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకుడు గుర్రం కిరణ్, అమిరిశెట్టి అనిల్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బల్ల మనోహర్, బుర్ర సంతోష్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపిక

విద్యార్థినికి ప్రశంసాపత్రం ఇస్తున్న ప్రిన్సిపాల్

ధర్మారం, డిసెంబర్ 10: ధర్మారం మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థిని టి రమ్యశ్రీ జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న స్థానిక ఎమ్మార్సీలో తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో రమ్యశ్రీ ప్రతిభ చూపినట్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినిని అభినందించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT MANTHANI.
O.S.No. 61 of 2024
Between:
Avadhanula Sarojana ...Plaintiff
AND
The State Bank of India, Gandhi Chowk Branch, Manthani Dist: Peddapalli rep by its Branch Manager & Others ...Defendants.
To,
All Concerned
NOTICE
Whereas the above named Plaintiff have filed A suit for Declaration, declaring the plaintiff is entitled to operate the locker bearing no. 1/6 of State Bank of India, Manthani (Main) Branch pertaining to the deceased Mahavadi Goswamy Seethamma as per the will deed dt. 20.07.2007 against the defendants.
That the said case is posted on 16-12-2024 for your appearance at 10.30 A.M. before the said court.
Therefore you are hereby directed to appear the said court along with documents to claim your defense if any Otherwise the matter will be decided ex-parte against you.
" By Order of the Court "
Sd/- KVLN Hari Babu, B. ANJANEYULU & SHASHIBUSHAN KACHE Advocates
Manthani. Cell: 90142 22255

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మంథని : నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రూపు రేఖలు మార్చడం హేయమైన చర్య

మంథని, డిసెంబర్ 10: తెలంగాణ తల్లి విగ్రహం రూపు రేఖలు మార్చడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ మాట్లాడారు. కేసీఆర్ మీద కక్ష సాధింపు ధోరణితో తెలంగాణ తల్లి విగ్రహం రూపు రేఖలు మార్చి సచివాలయం ఎదుట ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం అని చెబుతున్న ఆ విగ్రహం తెలంగాణ తల్లి కాదని.. కాంగ్రెస్ తల్లి విగ్రహం అని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎక్కటి అనంత రెడ్డి, గొబ్బూరి వంశీ, కాయితి సమ్మయ్య, ఆకుల రాజబాబు, విజయ్ కుమార్, తొంబరపు తిరుపతి, పోగుల సదానందం, పోలు కనకరాజు, మంథని లక్ష్మణ్, వేముల లక్ష్మయ్య, బడికెల శ్రీనివాస్, బొడ్డు గణేశ్, కనవేన కొమురయ్య, సమ్మయ్య, ఓదెలు, శ్రీనివాస్, కొండా రవీందర్, కడారి సంపత్ పాల్గొన్నారు.

రామగిరి: తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,డిసెంబర్10: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడంపై బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని ఖండించారు. తెలంగాణ తల్లి రూపు రేఖలను మార్చడంతో పాటు బతుకమ్మను తీసేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మారం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. మేడారంలో రాసూరి రాజ్ కుమార్, దొంగతుర్తిలో బాలసాని లింగయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూస్కూరు జితేందర్ రావు , కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, పూస్కూరు రామారావు, మాజీ ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు, దాడి సదయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నాడెం శ్రీనివాస్, నాయకులు దేవి నళినీకాంత్, దేవి వంశీకృష్ణ, గుజ్జేటి కనకలక్ష్మి, నందాల మల్లేశం, నాయకులు ముత్యాల చంద్రశేఖర్, భారత స్వామి, బొడ్డు రాములు, దేవి రమణ ఎండి అజాం బాబా, అయిత వెంకటస్వామి, దాసరి స్వామి, సంకసాని సతీష్ రెడ్డి, అజ్మీరా శ్రీనివాస్ నాయక్, బండి సురేష్, కాంపల్లి అపర్ణ, మార్గ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

రామగిరి, డిసెంబర్ 10: కల్వచర్లలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. గ్రామ ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మ్యాదరవేన కుమార్ యాదవ్, బొంకూరి పోచం, జాపతి శేఖర్, రేండ్ల కుమార స్వామి, రేండ్ల అశోక మెట్టు కిష్టయ్య, తాటి శంకర్, బూడిద మంగ, సైండ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

సినిమా టెక్నాలజీ కోర్సులను వినియోగించుకోవాలి

మంథని, డిసెంబర్ 10: సినిమా టెక్నాలజీ కోర్సును యువత వినియోగించుకోవాలని పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జీ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాక్ ద్వారా నూతనంగా సినిమాటోగ్రఫీ, సౌండ్ రికార్డు, డబ్బింగ్, యాంకరింగ్ వంటి 10 రకాల కోర్సులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. యువత తమకు నచ్చిన కోర్సులో చేరేందుకు రూ. 35వేలు చెల్లించాల్సి ఉండటుందని, మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఆసక్తి గల యువతీ యువకులు ఈ కోర్సులను వినియోగించుకోవాలని కోరారు.

నెలాఖరులోగా ధాన్యాన్ని బిడ్డర్‌కు అప్పగించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, డిసెంబర్10: నెలాఖరులోగా యాసంగి 2022 –23 సీజన్‌కు సంబంధించి పెండింగ్ టెండర్ ధాన్యాన్ని తప్పని సరిగా బిడ్డర్‌కు అప్పగించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. యాసంగి సీజన్ 2022–23 కు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 60 శాతం యాక్షన్ ధాన్యం లిఫ్ట్ చేసినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 40 శాతాన్ని ఈనెలారులోగా పూర్తి చేయాలన్నారు. నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా కేటాయించిన లక్ష్యం పూర్తి చేయకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలోజిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

క్రిస్మస్ తాత వేషధారులతో ప్రిన్సిపాల్

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 10: గోదావరిఖనిలోని సిమ్స్ వైద్య కళాశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు అలరింపచేశాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందుసింగ్ పాల్గొని క్రిస్మస్ విశిష్టతను వివరించారు. ఇక్కడ గైనకాలజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ అరుణ, వైద్య విద్యార్థులు ఉన్నారు

మాట్లాడుతున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులను ఎంపిక చేయాలి

ధర్మారం డిసెంబర్ 10: ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులను ఎంపిక చేయాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేపథ్యంలో గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఉండే ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ ఎండి ఆరిఫోద్దీన్, పంచాయతీరాజ్ డీఈ రాజమౌళి, ఏఎంసి చైర్మన్ రూప్లా నాయక్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

పిల్లలకు చెక్కు అందిస్తున్న సీడ్ ఆర్గనైజర్

ముత్తారం, డిసెంబర్ 10: ఓడేడు పరిధిలోని వెంకటేశ్వర్లపల్లికి చెందిన చుంచు రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి జేకే సీడ్ ఆర్గనైజర్ తిరుపతితో పాటు తోటి ఉద్యోగులు, స్నేహితులు కలిసి రూ. 21,500 మంగళవారం రమేశ్ భార్య శిరీష, కుమారుడు అశ్వత్థామ, కూతురు అనుజ్ఞలకు చెక్కు అందజేశారు. కుటుంబానికి ఎల్లవేళలగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నియామకం

జూలపల్లి, డిసెంబర్ 10 : మున్నూరు కాపు సంఘం సోషల్ మీడియా మండల ఇన్‌చార్జిగా అబ్బాపూర్‌కు చెందిన గాండ్ల హరీశ్‌ను నియమించినట్లు రాష్ట్ర ఇన్‌చార్జి ఎర్రం సంజీవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌ను మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఇక్కడ నాయకులు దండె వెంకటేశం, గాండ్ల చంద్రయ్య, పసునూటి శ్రీనివాస్, కొప్పుల మహేశ్, నాడెం శ్రీధర్, గాండ్ల రాజు, వంగపెల్లి వెంకటరమణ, బండి స్వామి, కట్కం నర్సయ్య పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

మంథని, డిసెంబర్ 10: మంథనికి చెందిన గట్టు నారాయణ గురూజీ రచించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీతో హ్యూమన్ ఇంటెలిజెన్స్‌తో పరస్పర చర్యకు సంబంధించిన పుస్తకాన్ని గుజరాత్‌లోని అహ్మాబాద్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఏఎంఏ, ఎన్‌సీపీడీఎస్–ఎస్ఆర్ఎస్ఎస్ సంయుక్తంగా ప్రచురించిన ఘనంగా జరిగిన ఈ పుస్తకావిష్కరణలో వక్తలతో పాటు గట్టునారాయణ గురూజీ, మంథని శ్రీసీతారామ సేవా సదన్ అధ్యక్షుడు, మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

మంథని/మంథని రూరల్, డిసెంబర్ 10: మంథని మున్సిపల్ పరిధిలోని పవర్ హౌజ్‌కాలనీ, అంగళూరు, మండలంలోని గుంజపడుగు, నాగారం, రామగిరి మండలం సుందిళ్లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ వేణు మంగళవారం పరిశీలించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని సెంటర్లలోని ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, సంబంధిత అధికారులున్నారు.

కాల్వశ్రీరాంపూర్ : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఈవో

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్10: సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను కాల్వశ్రీరాంపూర్ హైస్కూల్ లో డీఈవో మాధవి మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను డీఈవో పరిచయం చేసుకొని మాట్లాడారు. మొదటి రోజు కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వకీల్, ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంఈవో మహేశ్, హెచ్ఎం సునీత, పీడీలు కొత్తిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, బండి కుమారస్వామి, సారయ్య, మణిమాల, కృష్ణవేణి, వినోద్ పాల్గొన్నారు.

ముత్తారం, డిసెంబర్ 10: ముత్తారం జడ్పీహెచ్ఎస్‌లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఎంపీడీవో సురేశ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడా రంగంలో మంచి భవిష్యత్ ఉంటుందని, ఆ దిశగా విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఇక్కడ ఎంఈవో ఓదెలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ తీస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

ఆరు గ్యారెంటీలపై బీజేపీ నిరసన

పెద్దపల్లి టౌన్, డిసెంబర్10: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు.. 66 మోసాలపై బీజేపీ నిరసన చేపట్టింది. బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ నుంచి జెండా వరకు భారీ బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా జెండా చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోమాసే శ్రీనివాస్, గొట్టెముక్కల సురేశ్ రెడ్డి, సోమారపు లావణ్య, జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, సీనియర్ నాయకులు శిరాలపు పర్వతాలు, తంగెడ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

జెండా ఎత్తుకెళ్లేందుకు యత్నం

బీజేపీ బైక్ ర్యాలీ నిర్వహిస్తుండగా ఆ పార్టీ జెండాను మతి స్థిమితం లేని యువకుడు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు. జెండా ఎత్తుకెళ్లేందుకు యత్నించడంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు మండిపడుతున్నారు.

జేబీసీసీఐ సమావేశం

గోదావరిఖని, డిసెంబర్ 10: ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జేబీసీసీఐ స్టాండర్డ్‌జేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై సమావేశంలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు సభ్యులు, సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ(బీఎంఎస్) ప్రధానకార్యదర్శి యతిపతి సారంగపాణి పేర్కొన్నారు. సమావేశంలో బీఎంఎస్ నుంచి సుధీర్ గురుడే, ముజ్రాల్ హక్ అన్సారి, సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ నుంచి యాదగిరి సత్తయ్య పాల్గొన్నారు. .



సంతాపం తెలుపుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

నివాళి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 10 : నిర్మల్ జిల్లా ప్రభుత్వ దవాఖానలో సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ వకుళభరణం భరత్‌కు జీవో 510తో అన్యాయం జరిగిందనే ఆవేదనతో సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడని ల్యాబ్ టెక్నీషన్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. భరత్ ఆత్మకు శాంతి చేకూరాలని పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన ఆవరణలో మంగళవారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. జీవో 510 ద్వారా నష్టం వాటిల్లిందని మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు. భరత్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ సంపత్, శంకర్, సురేశ్, మల్లారెడ్డి, జీనత్, ప్రభాకర్, విజయ ప్రసాద్, స్రవంతి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

వినతిపత్రం ఇస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

పెద్దపల్లి, డిసెంబర్10: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి మనోజ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లుల చెల్లింపు, విద్యార్థుల సమస్యలపై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు మంగళవారం వినతిపత్రం అందించారు. అంతకుముందు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సరోజ, సత్యనారాయణ, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ, యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు నోమురి శ్రీధర్, రామగుండం నియోజకవర్గ కన్వీనర్ వింజమూరి సురేశ్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

అప్జల్‌ను సన్మానిస్తున్న పెద్దపల్లి ఏసీపీ కృష్ణ

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 10 : పోగొట్టుకున్న విలువైన పర్సు అప్పగించి అప్జల్‌ను ఏసీపీ గజ్జి కృష్ణ మంగళవారం తన కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. ఎస్ఐ లక్ష్మణరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈనెల4న పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి నుంచి గజరంగి పోశెట్టి భార్య, పిల్లలతో కలిసి బైక్‌పై బంధంపల్లికి వెళ్తుండగా దాదాపు తులం బంగారు ఆభరణాలు (చెవి కమ్మలు) ఉన్న పర్సు రోడ్డు మీద పడిపోయింది. శాంతినగర్‌లో పంక్చర్ షాపు నిర్వహించే ఎండీ అప్జల్‌కు ఆ పర్సు దొరికింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి, అందులోని చెవికమ్మలు, బంగారు ఆభరణాలు అందించిన అప్జల్ నిజాయితీని మెచ్చి ఏసీపీ సత్కరించి అభినందించారు. పర్సు అప్పగించిన అప్జల్‌కు పోశెట్టి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు, రేపు సీఎం కప్ క్రీడాపోటీలు

ధర్మారం, డిసెంబర్ 10: నంది మేడారంలోని బాలుర గురుకుల విద్యాలయంలో ఈనెల 11, 12న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలురకు 11న, బాలికలకు 12న పోటీలు ఉంటాయని వివరించారు. స్త్రీ, పురుషులకు కబడ్డీ, ఖోఖో పోటీలు వేర్వేరుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు. వివరాలకు దొంగతుర్తి, మేడారం జడ్పీ హైస్కూల్ పీఈటీలు ఎన్ శ్రీనివాస్, టీ సౌజన్యను సెల్ 93982 95492, 90106 85885లలో సంప్రదించాలని సూచించారు.

రేపు సీఎం కప్ క్రీడా పోటీలు

జూలపల్లి, డిసెంబర్ 10 : జూలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 12న సీఎం కప్–2024 మండల స్థాయి క్రీడా పోటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో పద్మజ వెల్లడించారు. క్రీడల నిర్వహణపై మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, ఎస్సెస్సీ మెమో వెంట తీసుకురావాలని సూచించారు. గ్రామస్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఇక్కడ ఎంపీవో అనిల్‌రెడ్డి, హెచ్ఎం లక్ష్మణ్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్, పంచాయతీ కార్యదర్శి ఖాజా, ఎస్‌జీఎఫ్ కన్వీనర్ మహేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్జీ-3లో క్రీడా పోటీలు ప్రారంభం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న జీఎంలు

రామగిరి, డిసెంబర్ 10: ఆర్జీ–3 ఏరియాలో డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి అథ్లెటిక్, స్విమ్మింగ్, త్రోబాల్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆర్జీ–3 జీఎం ఎన్ సుధాకర్ రావు హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం–1,2,3, భూపాలపల్లి, మణుగూరు, ఇల్లందు, కార్పొరేట్, కొత్తగూడెం రీజియన్ల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చి కోలిండియా స్థాయిలోనూ రాణించి సింగరేణి జెండా ఎగురవేయాలన్నారు. క్రీడలతో ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసం, ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. వివిధ పోటీల్లోని విజేతలకు ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు వైవీ రావు, కోట రవీందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఎస్‌వోటు జీఎం రఘుపతి, బండి నారాయణ, పర్సనల్ అధికారి సుదర్శనం, గౌరవ కార్యదర్శి సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్ వెస్లీ, కో–ఆర్డినేటర్ నరసింహారెడ్డి, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ

టీషర్ట్స్ అందజేస్తున్న సురేందర్ కుమార్, రాజేందర్ యాదవ్

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 10: అప్పన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులకు మాజీ ఎంపీపీ సందనవేని సునీత రాజేందర్‌యాదవ్ దంపతులు వితరణ చేసిన స్పోర్ట్స్ టీషర్ట్స్‌ను ఎంఈవో సురేందర్‌కుమార్ మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సట్టు పురుషోత్తం, పీఈటీ డాక్టర్ వేల్పుల సురేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.